క్లుప్తంగా

నూకాంబిక పోచమ్మతల్లి ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

రామగుండం: బర్మా, శ్రీలంక, కాందీశీకుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీనూకాంబిక పోచమ్మ తల్లి వేడుకలు అంతర్గాం టీటీఎస్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా శుక్రవారం నూకాంబిక ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో మహాన్యాస రుద్రాభిషేకం, లలిత సహస్ర కుంకుమ పూజ, మహాలక్ష్మి గణపతి హోమం నిర్వహించారు. పూజల్లో 101 మంది మాలధారణ మహిళలు పాల్గొన్నారు. ఏటా ఉగాదికి ముందు నూకాంబిక తల్లికి ముగింపు వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అనంతరం నూకాంబిక జాతర ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. పూజారి పెంట్యాల సత్యనారాయణశర్మ, ఫణీందర్‌శర్మ, శ్రీకంఠశర్మ, వినోద్‌శర్మ, జగదీశ్‌శర్మ, శశిధర్ శర్మ పాల్గొన్నారు.

ఆలయ పూజారి దంపతులకు సన్మానం



సన్మానిస్తున్న కోలాట బృందం

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖర్ శర్మ శుక్రవారం అబాది రామగుండంలో నూతన గృహ ప్రవేశం చేసుకోగా అధిక సంఖ్యలో భక్తులు, ప్రముఖులు వేడుకలకు హాజరయ్యారు. శ్రీవారి కోలాట మహిళా బృందం సభ్యులు పూజారి దంపతులను శాలువ, పూల మాలతో సత్కరించారు. బృందం ప్రముఖ ప్రతినిధులు మామిడి విజయలక్ష్మి, టి.సులోచన పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత

ఓదెల: మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో కళాజాత ఆటపాటలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కళాకారుడు బుర్ర శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఓటుహక్కు సద్వినియోగం, పరిసరాల పరిశుభ్రత, బేటీ పడావో.. బేటీ బచావో కార్యక్రమాలపై పాటల ద్వారా కళాబృందం సభ్యులు స్థానికులకు అవగాహన కల్పించారు.

కృష్ణమోహన్ శర్మకు సేవారత్న అవార్డు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ సాయిబాబా ఆలయం అర్చకులు మల్లెల కృష్ణమోహన్ శర్మ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఉగాది పురస్కారం -2024 పండిత్ సాయి సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఉగాది రోజున అవార్డు అందిస్తామని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సురభి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

వైభవంగా రామాలయ బ్రహ్మోత్సవాలు



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ముత్తారం: మండలంలోని లక్కారంలో శ్రీకోదండ రామాలయంలో శుక్రవారం వైభవంగా శ్రీసీతారాముల బ్రహ్మోత్సవాలు జరిగాయి. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ సర్పంచులు అత్తె లలిత, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాజిరెడ్డి, గ్రామపెద్దలు నాయిని చంద్రారెడ్డి, మదాసి రమేశ్, వీరగోని సారయ్య, కిల్లిశెట్టి రమేశ్, రామగిరి రాజాబాబు, సంజీవ్, దేవరనేని బుచ్చయ్య, రవి, రమేశ్, మధునయ్య, సదానందం, రాకేశ్ పాల్గొన్నారు.

గాయత్రిలో క్యాంపస్ డ్రైవ్



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 86మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. కాలేజీలో చదువుతున్న వారు, పూర్వ విద్యార్థులు 205 మంది ఇంటర్వ్యూకు హాజరైనట్లు తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారిని విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ నియామక పత్రాలను అందించి అభినందించారు. ప్రతి ఏటా క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ రవీందర్, కుమార్, సమద్, శారద పాల్గొన్నారు.

ఇసుక తరలించకుండా చర్యలు తీసుకోవాలి



గట్టెపల్లిలో ఇసుకను తరలిస్తున్న లారీని అడుకున్న గ్రామస్తులు



కదంబాపూర్‌లో అడ్డుకుంటున్న గ్రామస్తులు

- లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి మానేరు వాగులోంచి ఇసుకను లారీల్లో తరలిస్తుండగా శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరరు. మానేరు వాగులో ఇసుక క్వారీ ద్వారా ఇసుకను తరలించడం ద్వారా సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్, సంబంధిత అధికారులకు గ్రామస్తులు వినతిపత్రం ఇచ్చారు. దీంతోపాటు క్వారీని మూసివేయాలని కోరడంతో 3న జిల్లా మైనింగ్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్‌కుమార్‌లు క్వారీ వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ఇసుకను తరలించొద్దని క్వారీ యజమానులకు సైతం అధికారులు సూచించినట్లు గ్రామస్తులు తెలిపారు. అయినా క్వారీ యజమానులు ఇసుకను మానేరు వాగు నుంచి తోడుతుండటంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. గ్రామస్తులు దామోదర్, రాజమల్లు, శ్రీనివాస్, రమేశ్, సంతోష్ ఉన్నారు.

గ్రామస్తుల అడ్డగింత..

కదంబాపూర్ మానేరు వాగులోంచి ఇసుకను తోడటం ద్వారా భూగర్భజలాలు అడుగంటిపోవడంతో తాగు, సాగునీటి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు గోస్కుల సదయ్య తదితరులు ఇసుకను తోడుతున్న జేసీబీని అడ్డుకుని అధికారులకు సమచారం ఇచ్చినట్లు వారు తెలిపారు.

రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి



మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

పెద్దపల్లిరూరల్: రెండో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ నాయకులు నరసింహ, రామాంజనేయులు, కడారి సునీల్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. సమాన పనికి, సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

జిల్లా కమిటీ ఖరారు

జిల్లా సెకండ్ ఏఎన్ఎంల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఖరారు చేశారు. అధ్యక్షురాలిగా జి.స్వరూప, ఉపాధ్యక్షులుగా అరుంధతి, సుజాత, ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ రాణి, సహాయ కార్యదర్శులుగా రమాదేవి, సునీత, ఆర్గనైజర్స్ కళావతి, కోశాధికారిగా రాజేశ్వరితో పాటు ఏడుగురు కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ సంఘానికి గౌరవాధ్యక్షుడిగా కడారి సునీల్ వ్యవహరిస్తారు.

మంథనికి చేరిన రాజ్యాంగ రక్షణ యాత్ర



మాట్లాడుతున్న సుధాకర్

మంథని: మహనీయుల మహోత్సవంలో భాగంగా 2 నుంచి 8 వరకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాజ్యాంగ రక్షణ యాత్ర శుక్రవారం మంథనికి చేరుకుంది. చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసమవుతున్నాయని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. నాయకులు నూకల బానయ్య, అప్పాల పోచ మల్లయ్య, ఎరుకల రమేశ్, జంజర్ల రాజు, గొర్రంకల సురేశ్ ఉన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం



మంథని: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెద్దపల్లిరూరల్: బీజేపీ కార్యాలయంలో..



గోదావరిఖనిటౌన్: బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సుల్తానాబాద్‌లో..



ధర్మారం: నివాళి అర్పిస్తున్న నాయకులు



జూలపల్లిలో..



కోల్‌సిటీ: నివాళి అర్పిస్తున్న అధికారులు

మంథని: అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు శ్రీనుబాబు అన్నారు. శుక్రవారం మంత్రి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నివాళి అర్పించారు. పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు చిలారపు పర్వతాలు, గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి నివాళి అర్పించారు.

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో జగ్జీవన్‌రావు జయంతి నిర్వహించారు. ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ భవనంలో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు.

ధర్మారం: ధర్మారంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు స్వామి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

ఓదెల: మండలంలోని కొలనూర్, ఓదెల, పొత్కపల్లి, గుంపుల గ్రామాల్లో నివాళి అర్పించారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం ముస్త్యాలలో కాంగ్రెస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో నివాళి అర్పించారు. నగరపాలక సంస్థ ఎస్ఈ చిన్నారావు, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్‌రావు, సూపరింటెండెంట్ మనోహర్ ఉన్నారు.

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో నివాళి అర్పించారు.

ఆరోగ్య సంరక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఆఫీసర్ పద్మజ

రామగిరి: సింగరేణి సంస్థ ఆర్జీ–3 ఏరియాలోని ఓసీపీ–2 ఉపరితల గనిలో శుక్రవారం వైద్యారోగ్య విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెల్త్ ఆఫీసర్ పద్మజ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. వేసవిలో ఉద్యోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మంసాహారం, మద్యపానం, దూమపానం జోలికి వెళ్లకపోవడం మంచిదన్నారు. మేనేజర్ కేవీ, రామారావు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీ రెడ్డి, ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్‌రెడ్డి, భద్రత అధికారి ఆసిఫ్, సీనియర్ పీవో మురళి, పిట్ కార్యదర్శులు రామిళ్ల మనోహర్, పోషం పాల్గొన్నారు.

అందివచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: సంస్థలో పనిచేసే అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం స్థానిక ఆర్సీఓఏ క్లబ్‌లో నిర్వహించిన గైర్హాజర్ కార్మికుల కౌన్సెలింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంస్థలో ఉద్యోగం దొరకడం చాలా అదృష్టమన్నారు. ఇలాంటి అవకాశాన్ని జారవిడిచుకోవద్దన్నారు. ఉద్యోగులు అనారోగ్య సమస్యలు తలెత్తితే సింగరేణి ఆసుపత్రిలో తగిన వైద్యం చేయించుకోవాలన్నారు. దీనివల్ల ఉద్యోగం కాపాడుకున్న వారవుతారన్నారు. ఉద్యోగులు తప్పకుండా విధులకు హాజరై నిర్దేశిత మస్టర్లను పూర్తి చేయాలన్నారు. లేని పక్షంలో మూడేళ్ల గైర్హాజర్ మస్టర్లను పరిగణలోకి తీసుకుని విధుల నుండి తొలగించే అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా సమస్యలుంటే పరిష్కరించడానికి యాజమాన్యం సహకారం అందిస్తుందన్నారు. 2023 సంవత్సరంలో వంద మస్టర్లు కూడా నిండని ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి గైర్హాజర్ లేకుండా చూసుకోవాలన్నారు. ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, పర్సనల్ ఏజీఎం లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, సీఎంవోఏఐ నాయకులు కోల మల్లేశ్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు పాల్గొన్నారు.

సమాజసేవలో ఎప్పుడూ ముందుండాలి

సుల్తానాబాద్‌రూరల్: ప్రతి ఒక్కరూ సమాజసేవలో ముందుండాలని ఎస్సై శ్రావణ్‌కుమార్ అన్నారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన హన్సిక ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా నిరుపేద కుటుంబం కావడంతో వారి పరిస్థితులను తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు మనోజ్‌గౌడ్ ఎస్సై దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం క్వింటాల్ బియ్యం అందించారు. అలాగే సమజాసేవతోనే మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు.

శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



ఏర్పాట్లపై చర్చిస్తున్న అయోధ్యసింగ్

రామగుండం: ఈనెల 17వ తేదీన శ్రీరామనవమి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో వేడుకల నిర్వహణపై శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రావుతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సోదరుడు అయోధ్యసింగ్‌ఠాకూర్ చర్చించారు. వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలోనే చల్లటి తాగునీరు, పానీయాలు, కూలర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రశాంతంగా భోజనం చేసేలా క్యూలైన్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయ కమిటీ ప్రతినిధులు బొడ్డు యాదగిరి, కొమ్మురాజుల మల్లేశ్, తాటిపెల్లి కృష్ణమూర్తి ఉన్నారు.

కటింగ్ చేస్తా.. ఓటు పట్టేస్తా



కటింగ్ చేస్తున్న అభ్యర్థి శ్రీనివాస్

సుల్తానాబాద్: బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పట్టణంలోని వ్యాపార సముదాయంలో ప్రచారం చేశారు. మంగలి షాప్‌లోకి వెళ్లి కటింగ్ చేస్తూ తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

గుడుంబా సామగ్రి సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



నిందితుడి అరెస్టు చూపుతున్న ఎక్సైజ్ సీఐ రాథోడ్

సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ మండలం పందిళ్ల గ్రామ శివారులో సూర తిరుపతి గుడుంబా తయారు చేసే సామగ్రిని వాహనంపై తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం సాయంత్రం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశానుసారం ఎన్నికల కోడ్ సందర్భంగా రూట్ వాచ్ జరుపుతుండగా పట్టుబడ్డట్టు ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలిపారు. తిరుపతి వాహనాన్ని, 70 కేజీల బెల్లం, 5 కేజీల స్పటిక, 5లీటర్ల నాటు సారాను పట్టుకొని సుల్తానాబాద్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించామని ఆయన పేర్కొన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచామన్నారు. ఎస్సై రాజు, సిబ్బంది ఉన్నారు.

నేడు మంథనిలో నిరసన దీక్ష

మంథని: ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయనందుకు గాను శనివారం మంథని ప్రధాన చౌరస్తాలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.

7న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గోదావరిఖని: స్థానిక సరస్వతి శిశుమందిరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 7న శారదానగర్ శిశుమందిర్‌లో ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థి పరిషత్ నాయకులు ఎస్.సంజయ్‌కుమార్, పల్లెర్ల కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1986 నుంచి 2022 వరకు పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఈ సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. పూర్వ విద్యార్థి పరిషత్ నాయకులు ఇల్లందుల శ్రీనివాస్, సామర్ల రాజు, కీర్తి నాగరాజు, ఈదునూరి విజయ్ కుమార్, ఎర్రంస్వామి, శ్రీధర్ రాజు, భూసారపు ఎల్లయ్య, గోటికార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన సమ్మయ్య

మంథని: మంథని నియోజకవర్గ బీసీ ఫెడరేషన్ కులాల సమితి కన్వీనర్, పూసాల సంఘం నాయకుడు కావేటి సమ్మయ్య శుక్రవారం కాంగ్రెస్‌లో చేరాడు. మంథనిలోని మంత్రి నివాసంలో మంత్రి సోదరుడు శ్రీనుబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెంట్రి రమ, పార్టీ మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్ ఉన్నారు.

నిత్యావసరాల పంపిణీ



గోదావరిఖనిటౌన్: రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు శుక్రవారం లక్ష్మీనగర్‌లోని జామా మసీదు వద్ద కీర్తిశేషులు ఓలసాని రామారావు, స్వరూపారాణి జ్ఞాపకార్థం గోదావరిఖని న్యాయవాదులు నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు వేల్పుల మురళీధర్‌యాదవ్, మీర్జా సలీంబేగ్, పులిపాక ప్రవీణ్, దాదా సలాం, మెండె లింగయ్యాయాదవ్ పాల్గొన్నారు.

బీజేపీకి మద్దతు ఇవ్వాలి

గోదావరిఖని: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు మద్దతుగా నిలవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్ల పాలన, మాలల పాలన, కుటుంబ పాలన నడుస్తోందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్‌ను అంబేడ్కర్ వెంకటస్వామి కుటుంబానికి రాసిచ్చినట్లుగా తాత, తండ్రి, మనుమడి వరకు వారే అనుభవిస్తున్నారని, మాదిగలకు అన్యాయం చేస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలంతా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నాయకులు మడిపెల్లి దశరథం, కాసిపేట రాజయ్య, గద్దెల అనిల్‌కుమార్, ఏలూరి రాంబాబు, మాతంగి కుమార్, కొల్లూరి కొమురయ్య, ఉప్పులేటి పర్వతాలు, రాములు పాల్గొన్నారు.

శిథిలావస్థలో మండల పరిషత్ కార్యాలయం



పెచ్చులూడిన భవనం పైకప్పు



శిథిలావస్థలో కిటికీ

- భయాందోళనలో కార్యాలయం సిబ్బంది

పాలకుర్తి: పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరుకుంది. ముఖ్యంగా ఎంపీడీవో కార్యాలయం భవనం పైకప్పు పెచ్చులూడి కింద పడుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. కిటికీలు కూడా పూర్తిగా శిథిలమై ముట్టుకుంటే ఊడిపోయేలా ఉన్నాయి. ఈ భవనాన్ని ఎప్పుడో కూల్చివేయాలని భావించినప్పటికీ స్థానికంగా కార్యాలయం నిర్వహణకు ఇతర భవనాలు అందుబాటులో లేని కారణంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో శిథిల భవనంలోనే అధికారులు, సిబ్బంది కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు వెంటనే చొరవ తీసుకుని మండల పరిషత్ కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు కోరుతున్నారు.

మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు



పైప్‌లైన్ పరిశీలిస్తున్న చైర్మన్ లక్ష్మి

సుల్తానాబాద్: వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా మానేరులో అదనంగా మరమ్మతు చేయించి మోటార్లు బిగించి నీరు అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గట్టెపల్లిలోని మానేరు వాగులో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన మోటార్ల పనితీరును చైర్‌పర్సన్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపదికన పైప్‌లైన్, మోటార్ల మరమ్మతు చేయిస్తున్నట్లు తెలిపారు. అలాగే పైప్‌లైన్ లీకేజీలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు తాగునీటికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చైర్మన్ వెంట సిబ్బంది ఉన్నారు.